రోడ్డును ఆక్రమించి వేసిన షెడ్లను తొలగించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

చిరు వ్యాపారులకు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి విజ్ఞప్తి

నాగోలు: రోడ్డు వెంట అక్రమంగా రేకుల షెడ్డులు వేసుకోవడం వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోందని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. నాగోల్ డివిజన్ పరిధిలోని బండ్లగూడ నుంచి రాజా టిఫిన్స్ వరకు రోడ్డు వెంట షెడ్డులు వేసుకున్న చిరు వ్యాపారులు ఆదివారం బండ్లగూడ రామాలయంలో సమావేశమయ్యారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ నిర్ణయం ప్రకారం రోడ్డు వెడల్పు కార్యక్రమం ఉంటుందన్నారు. వ్యాపారులు తమ స్థలంతో పాటుగా అదనంగా మరో 10–15 ఫీట్ల మేర రోడ్డును అక్రమించి రేకుల షెడ్డులు వేడుకోవడం వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతున్నదని అన్నారు. రోడ్డును ఆక్రమించిన వేసిన షెడ్లను తొలగించాలని ఆయన వ్యాపారులను కోరారు. ఇలా చేస్తే ప్రజలకు ట్రాఫిక్ నుంచి విముక్తి కలుగుతుందని అన్నారు. గతంలో ఎన్నికల సమయంలో జీహెచ్‌ఎంసీ సిబ్బంది రోడ్డును ఆక్రమించి వేసిన షెడ్లను తొలగిస్తామని చెప్పగా నేనే వద్దని వారికి చెప్పానని ఎమ్మెల్యే అన్నారు. ఇప్పుడు మీరే సొంతంగా షెడ్లను తొలగించి ట్రాఫిక్ సమస్యను నుంచి ప్రజలకు విముక్తి కలిగించాలని కోరారు. కార్యక్రమంలో నాగోలు డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి,చెరుకు ప్రశాంత్ గౌడ్, సుర్వీ రాజు గౌడ్, నతీశ్, కవిత, చిరు వ్యాపారులు పాల్గొన్నారు

ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం ఫిట్మెంట్ ప్రకటనపై హర్షం



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, ఆర్టీసీ ఉద్యోగులు

చాదర్‌ఘాట్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీఎస్‌ఆర్టీసీ ఉద్యోగుల శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ 21 శాతం ఫిట్మెంట్ ప్రకటించడంపై ఆర్టీసీ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. మలక్‌పేట ఏ బ్లాక్ అధ్యక్షుడు కొమిరెల్లి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఓల్డ్ మలక్‌పేటలో పోచమ్మ ఆలయం చౌరస్తాలో ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కొమిరెల్లి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా ప్రతినెలా 35 కోట్లు చొప్పున ఏట 420 కోట్లు అదనంగా చెల్లింపుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. కేసీఆర్ పాలనలో ఆర్టీసీ ఉద్యోగులు పీఆర్సీకి నోచుకోలేదని ఆయన విమర్శించారు. అనంతరం స్థానికులకు మిఠాయిలు పంచి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ ఓబీసీ వైస్ చైర్మన్ చౌకి రవికుమార్ పటేల్, మలక్‌పేట రేవంత్ రెడ్డి అభిమాన సంఘం అధ్యక్షుడు మొహమ్మద్ సేవా గౌస్, మలక్‌పేట నియోజకవర్గం కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు ఆకుల రాజు, మలక్‌పేట ఏ బ్లాక్ కార్యదర్శి రామకృష్ణ, సోమయ్య గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా స్వామివారి కల్యాణం

చంపాపేట: కర్మన్‌ఘాట్ శ్రీభవానీ సమేత నాగ లింగేశ్వర స్వామివారి కల్యాణ మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం కర్మన్‌ఘాట్‌లోని పురవీధుల్లో స్వామివారి పల్లకి ఊరేగింపు నిర్వహించారు. కర్మన్‌ఘాట్ శ్రీధ్యానాంజనేయ ఆలయ చైర్మన్ నల్లా రఘుమారెడ్డి, నాగలింగేశ్వర స్వామివారి ఆలయ పాలక మండలి సభ్యులు లక్ష్మయ్య, సుధాకర్, పురుషోత్తం, ప్రవీణ్ పాల్గొన్నారు.



స్వామివారి పల్లకి ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

సావిత్రీబాయి పూలేకు ఘన నివాళి



సహారా రోడ్డులో సావిత్రీబాయి పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకరరెడ్డి



హయత్‌నగర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు

హయత్‌నగర్: మహిళా చైతన్యమూర్తి, సంఘ సంస్కర్త, మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలో ఆమె విగ్రహాలకు, చిత్రపటాలకు పూల దండలు వేసి నివాళులర్పించారు. మహిళల్లో చైతన్య కోసం ఆమె ఎంతో కృషి చేశారని ఆయన కొనియాడారు.

◆ హయత్‌నగర్‌లోని సావిత్రీబాయి పూలే విగ్రహానికి నాయకులు ఎర్ర రవీందర్, పారంద స్వామి ఆధ్వర్యంలో పూల దండ వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు రవీంద్రాచారి, శేఖర్‌రెడ్డి, పీసీసీ కార్యదర్శి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, నాయకులు నరసింహారావు, ఐర్రె రాజ్‌కుమార్, ఎర్ర మహేందర్ పాల్గొన్నారు.

మన్సూరాబాద్: మన్సూరాబాద్ డివిజన్ సహారాస్టేట్స్ కాలనీ రోడ్డులో ఉన్న సావిత్రీబాయి పులే విగ్రహానికి టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ డివిజన్ మాజీ అధ్యక్షుడు పోచబోయిన జగదీష్‌యాదవ్, హయత్‌నగర్‌లో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందోజు రవీంద్రాచారి, హయత్‌నగర్ మండల కార్యదర్శి సామిడి శేఖర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో..

నాగోలు: కొత్తపేటలోని తెలంగాణ అమరవీరుడు సిరిపురం యాదయ్య చౌరస్తాలో వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాయబండి పాండురంగాచారి పార్టీ నాయకులతో కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీసీ సంఘ నాయకుడు దండు నిరంజన్ తదితరులు పాల్గొన్నారు .

గొడవలకు కేరాఫ్‌గా వైన్స్

వ్యక్తిపై బీరు బాటిల్‌తో దాడి

చంచల్‌గూడ: ప్రధాన చౌరస్తాలో ఉన్న వైన్స్ షాపు గొడవలకు అడ్డగా మారింది. ఇక్కడ నిత్యం గొడవలు జరుగుతున్నా యాజమాన్యం గానీ.. స్థానిక పోలీసులు గానీ ఎలాంటి చర్యలకు పూనుకోవడం లేదు. మందుబాబులు రోడ్డు మీదే మద్యం తాగుతూ గొడవలకు దిగుతున్నారు. వైన్స్ వద్ద రోడ్డు పైనే వాహనాలు పార్కింగ్ చేస్తుండటంతో ట్రాఫిక్ రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతోంది. అలస్యంగా వెలుగులోకి వచ్చిన దాడి ఘటన వివరాలు ఇలా ఉన్నాయి.. కుర్మగూడ డివిజన్ దోబీఘాట్ చౌరస్తాలో ఉన్న శివం వైన్స్‌లో గత శుక్రవారం భవానీనగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ సికందర్ (42) మద్యం తాగుతుండగా తెలిసిన వ్యక్తి ఆసిఫ్ అకస్మాత్తుగా వచ్చి బీరు బాటిల్‌తో తలపై దాడి చేసి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడ్డ బాధితుడు మాదన్నపేట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కాగా ఈ దాడికి గల కారణాలు తెలియరాలేదు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇక్కడ గతంలో కూడా మద్యం సేవించి గొడవ పడిన ఘటనలో ఒకరు హత్యకు గురయ్యారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించడం హర్షణీయం



శ్రీరామ్‌నగర్ కాలనీలో మాట్లాడుతున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి



పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న అసోసియేషన్ సభ్యులు

మన్సూరాబాద్: ఎక్కడ మహిళలు గౌరవించబడి పూజింపబడతారో... అక్కడ దేవతలు ఉంటారని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. శ్రీరామ్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం భవనంలో కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన కార్పొరేటర్ మాట్లాడుతూ, స్త్రీ లేనిదే సృష్టి లేదని, మహిళలు అన్ని రంగాల్లో రాణించడం హర్షణీయమన్నారు. అనంతరం వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన కాలనీ మహిళలను సత్కరించారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొప్పుల ఉపేందర్‌రెడ్డి, గంజి సత్తయ్య, సాయినాథ్, కొప్పుల కొండల్‌రెడ్డి, యాదగిరి, వేమన్‌రెడ్డి, శివప్రసాద్ కాలనీ మహిళలు వాణి, హరితప్రభ, రమ్య తదితరులు పాల్గొన్నారు.

◆ మహిళా దినోత్సవం సందర్భంగా మన్సూరాబాద్ డివిజన్‌లోని సూర్యోదయ కాలనీ సంక్షేమ సంఘం భవనంలో కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులను సత్కరించారు. కాలనీ అసోసియేషన్ సభ్యులు స్వప్న, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

శ్రీబాలాజీనగర్ నూతన కమిటీ ఎన్నిక

మన్సూరాబాద్: డివిజన్ పరిధి శ్రీబాలాజీనగర్ సంక్షేమ సంఘం సభ్యులు కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం సమావేశమై నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ గౌరవ అధ్యక్షుడిగా డి.సాంబిరెడ్డి, అధ్యక్షుడిగా మందడి సరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గంజి వెంకటేశం, ఉపాధ్యక్షుడిగా సీహెచ్ సుధీర్ రెడ్డి, కోశాధికారిగా టి. శ్రీశైలం, జాయింట్ సెక్రటరీగా బి.మోహన్ రెడ్డి, కల్చరల్ సెక్రటరీగా ఉమా ఎన్నికైనట్లు నూతన అధ్యక్షుడు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ, కాలనీవాసులకు అందుబాటులో ఉండి కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. పూర్తిస్థాయి కమిటీని త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు.

పాతబస్తీలో అదృశ్యం.. జార్ఖండ్‌లో లభ్యం

చంచల్‌గూడ: పాతబస్తీలో అదృశ్యమైన బాలుడు జార్ఖండ్ రాష్ట్రంలో దొరికాడు. ఆదివారం మాదన్నపేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బీహార్‌కు చెందిన మహ్మద్ రెహ్మాన్ షాలీబండలో నివసిస్తున్నాడు. ఇతను తన ఇద్దరు కుమారులను యాకుత్‌పురాలోని జామియా ఇస్లామియా హిదాయత్ ఉల్ ఉలూమ్ మదర్సాలో చేర్పించాడు. రెండవ కుమారుడు (10) గత శుక్రవారం మదర్సా నుంచి అదృశ్యం కావడంతో రెహ్మాన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులకు ఎట్టకేలకు ఆదివారం బాలుడు జార్ఖండ్ రాష్ట్రంలోని జసిదిన్ రైల్వే స్టేషన్‌లో లభ్యమైనట్లు తెలిపారు.

రైతుబజార్లలో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్, వనస్థలిపురం రైతుబజార్లలో కూరగాయల ధరలు (కిలో...రూపాయల్లో...) టమోటా లోకల్ 11, వంకాయ 33, బెండ 45, పచ్చిమిర్చి 65, కాకర 38 , బీర 35, క్యాలీఫ్లవర్ 18, క్యాబేజీ 25, క్యారెట్ 33, దొండ 28, ఆలు 24, ఉల్లి 24, గోకర 35, దోస 18, సొర 09, పొట్ల 18, అరటి 09, చిక్కుడు 55, అర్వి 45, మునగ 45, చిలగడదుంప 60, బీట్‌రూట్ 25, కీర 32, ఫ్రెంచ్ బీన్స్ 45, కాప్సికమ్ 60. సోమవారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే ఈ ధరలు అమలులో ఉంటాయి.

అన్ని దానాల్లోకి అన్నదానమే గొప్పది

రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం



అన్నదానంలో పాల్గొన్న వకుళాభరణం కృష్ణమోహన్

దిల్‌సుఖ్‌నగర్: అన్ని దానాల్లోకి అన్నదానమే గొప్పదని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు అన్నారు. ఎంత విలాసవంతంగా జీవించినప్పటికీ పదిమంది ఆకలి తీర్చడంలో పొందే ఆత్మసంతృప్తి మరువలేనిదన్నారు. ఆదివారం రామకృష్ణాపురంలోని శ్రీశైవ క్షేత్ర ప్రాంగణంలో మహాశివరాత్రి అనంతర తొలి అమావాస్య సందర్భంగా మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కృష్ణమోహన్ రావు ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకు ముందు అర్చక స్వాములు, వేద పండితులు శైవ క్షేత్ర ప్రాంగణంలో కొలువై ఉన్న పంచలింగాలకు పంచామృతాలచే అభిషేకం చేశారు. కార్యక్రమంలో శైవ క్షేత్ర ట్రస్ట్ సభ్యుడు కోటేశ్వరావు, వనిత శక్తి అధ్యక్షురాలు హైమ, రమేష్ గుప్తా, సీతారాం, మల్లేష్ యాదవ్, కుమార్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి మరోసారి మోదీకి పట్టం కట్టండి: సంరెడ్డి



వికసిత్ భారత్ యాత్రలో పాల్గొన్న భాగ్యలక్ష్మి, సురేందర్‌రెడ్డి

మలక్‌పేట: దేశాభివృద్ధికి మరోసారి నరేంద్రమోదీకి పట్టం కట్టాలని బీజేపీ మూసారంబాగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ మధుసూదన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. డివిజన్ పరిధిలోని ఎస్‌బీఐ ఆఫీసర్స్ కాలనీ పార్కులో ఆదివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రదర్శన వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. శాలివాహన నగర్, దిల్‌సుఖ్‌నగర్, ఎస్‌బీహెచ్ కాలనీ, మూసారంబాగ్ మెయిన్‌రోడ్‌లో బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోలో వివిధ అంశాలు పొందుపర్చడం కోసం ప్రజల అభిప్రాయాలు, సలహాలు సేకరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నందడి సురేందర్‌రెడ్డి, కోశాధికారి రమేష్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కొప్పుల దినేష్, సీనియర్ నేతలు యాదగిరి సురేందర్, జక్కా మోహన్‌రెడ్డి, నాయకులు ఉదయ్, తులసి, సంతోష్ పాల్గొన్నారు.

జీఓ46 రద్దు చేయాలని నిరుద్యోగుల ఆందోళన



దిల్‌సుఖ్‌నగర్ రాజీవ్‌చౌక్‌లో నిరసన తెలుపుతున్న నిరుద్యోగులు

చైతన్యపురి: జీఓ 46 రద్దు చేయాలని, గ్రూప్ 1, 2, 3 పోస్టులు పెంచాలని కోరుతూ నిరుద్యోగులు ఆదివారం దిల్‌సుఖ్‌నగర్ రాజీవ్ చౌక్ వద్ద ఆందోళనకు దిగారు. ఈ సమస్యలపై ఇందిరాపార్కు వద్ద నిర్వహించ తలపెట్టిన నిరుద్యోగ మార్చ్, దీక్షకు అనుమతి ఇవ్వకపోవటంతో దిల్‌సుఖ్‌నగర్‌లో వందలాది మంది ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన చేశారు. ట్రాఫిక్ జామ్ కావటంతో సమాచారం అందుకున్న చైతన్యపురి పోలీసులు నిరసనకారులను అదుపులోకి తీసుకుని సరూర్‌నగర్ పోలీసు స్టేషన్‌కు తరలించారు.పోలీసుల తీరుకు నిరసనగా రెండు పోలీస్ స్టేషన్‌ల ముందు నిరుద్యోగులు ఆందోళన చేపట్టారు. అదుపులోకి తీసుకున్న ఆందోళన కారులను సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

కాలనీల అభివృద్ధితో అసోసియేషన్ల పాత్ర కీలకం

నాగోలు: కాలనీల అభివృద్ధిలో అసోసియేషన్ల పాత్ర కీలకమని, మధురానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పక్కా భవన్ నిర్మించుకోవడం, ఉచితంగా మెడికల్ క్యాంపు నిర్వహించటం అభినందనీయమని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం బండ్లగూడలోని మధురానగర్‌లో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులకు, మహిళలకు, సీనియర్ సిటిజన్స్‌కు వైద్య సిబ్బంది బీపీ, షుగర్, కంటి, దంత పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సలహాలు అందజేశారు. ఈ వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పరిశీలించి కాలనీ అసోసియేషన్ నాయకులను, సీనియర్ సిటిజన్స్‌ను అభినందించారు. కాలనీ అసోసియేషన్ నాయకులు వివిధ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. నాగోల్ కార్పొరేటర్ అరుణ సురేందర్, కాలనీ అసోసియేషన్ కార్యదర్శి ర త్నాకర్ రావు, సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు మోహనాచారి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యంగిరా దేవిని దర్శించుకున్న ఏపీ చీఫ్ సెక్రటరీ



ఏపీ చీఫ్ సెక్రటరీ జవహర్‌రెడ్డికి ప్రత్యంగిరా దేవి జ్ఞాపికను అందజేస్తున్న మునిపల్లె శ్రీనివాస్

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురంలోని ప్రత్యంగిరా పరమేశ్వరి అమ్మవారిని ఆదివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్యంగిరా దేవి మహిమ గల దేవత అని అన్నారు. ఆలయ సెక్రెటరీ మునిపల్లె శ్రీనివాస్ సువర్ణలత దంపతులు వారికి అమ్మవారి జ్ఞాపికను అందజేశారు. వాసవి కాలనీలోని అష్టలక్ష్మి ఆలయంలోనూ జవహర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు జంప జగన్, అయిత అంజయ్యగుప్తా, వరకుమార్, సుధాకర్ పాల్గొన్నారు.

నేరాల అదుపులో కానిస్టేబుళ్ల పాత్ర కీలకం



అంజిబాబుకు బ్యాడ్జీ అలంకరిస్తున్న ఏసీపీ కాశిరెడ్డి

హస్తినాపురం: క్షేత్ర స్థాయిలో నేరాలను అదుపు చేయడంతో కానిస్టేబుళ్ల పాత్ర కీలకమని వనస్థలిపురం ఏసీపీ పల్లె కాశిరెడ్డి అన్నారు. ఏసీపీ కార్యాలయంలో కానిస్టేబుల్‌గా పని చేస్తున్న అంజిబాబు హెడ్‌కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందారు. అంజిబాబుకు ఏసీపీ కాశిరెడ్డి పదోన్నతి బ్యాడ్జీని అలంకరించి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, పదోన్నతి పొందిన ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా తమ విధులను నిర్వహించి శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. నేరాలను అరికట్టడంలో క్షేత్రస్థాయిలో ఉండే కానిస్టేబుళ్ల పాత్ర కీలకమన్నారు.

విద్యార్థులే దేశ భవిష్యత్‌కు మార్గదర్శకులు



స్నాతకోత్సవంలో పాల్గొన్న బచ్‌పన్ స్కూల్ డైరెక్టర్ రూపారెడ్డి

మన్సూరాబాద్: విద్యార్థులే దేశ ఉజ్వల భవిష్యత్‌కు మార్గదర్శకులని బచ్‌పన్ అకడమిక్ హైట్స్ రీజినల్ డైరెక్టర్ రూపారెడ్డి అన్నారు. మన్సూరాబాద్ రాగాల ఎన్‌క్లేవ్ కాలనీలోని బచ్‌పన్ స్కూల్ స్నాతకోత్సవం శనివారం రాత్రి జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన రూపారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, తల్లిదండ్రులకు, గురువులకు, దేశానికి పేరు ప్రతిష్టలు తేవాలని కోరారు. అనంతరం విద్యార్థులకు స్నాతకోత్సవ పట్టాలను అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో బీసీ సంఘం నాయకుల చేరిక



నాగోలు: బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపురే బ్రహ్మయ్య, బీసీ సంక్షేమ సంఘం మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మద్దెల వినయ్ కుమార్‌లు ఆదివారం ఏఐసీసీ అధికార ప్రతినిధి, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేశారు. ఈ సందర్భంగా బ్రహ్మయ్య మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరామన్నారు. కార్యక్రమంలో బుడ్డ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మలక్‌పేటల్‌లో ఫ్లాగ్‌మార్చ్



మలక్‌పేట: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సైదాబాద్ ఏసీపీ వెంకన్న ఆధ్వర్యంలో మలక్‌పేట పోలీసులు ఆదివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కోసం ఫ్లాగ్ మార్చ్ చేపట్టినట్లు మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ గుంజె శ్రీనివాస్ తెలిపారు. సలీంనగర్, శ్రీపురం కాలనీ, బాలదానమ్మబస్తీ, మూసారంబాగ్ ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది. ఎస్సైలు సురేష్, జయంత్, నవీన్, కిరణ్ లాల్, పాల్గొన్నారు.

సంత్ శ్రీఆశారామ్‌జీ బాపూను వెంటనే విడుదల చేయాలి



ర్యాలీ నిర్వహిస్తున్న శ్రీయోగ వేదాంత సేవా సమితి సభ్యులు

నాగోలు: సంత్ శ్రీఆశారామ్‌జీ బాపూను ఆయన ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని వెంటనే విడుదల చేసి ఆయనకు వైద్య సదుపాయాలు కల్పించాలని శ్రీయోగ వేదాంత సేవా సమితి హైదరాబాద్ ఇన్‌చార్జి విజయ్ పరిఖ్ డిమాండ్ చేశారు. ఆశారమ్ బాపూను విడుదల చేయాలని కోరుతూ ఆదివారం కొత్తపేట నుంచి దిల్‌సుఖ్‌నగర్ వరకు యోగ వేదాంత సేవా సమితి హైదరాబాద్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ పరిఖ్ మాట్లాడుతూ..తప్పుడు ఆరోపణలతో జోధ్‌పూర్ జైలులో 86 ఏళ్ల ఆశారామ్‌జీ బాపూ ఆరోగ్య పరిస్థితి చాలా విషమంగా ఉందని తెలిపారు. వెంటనే ఆయనను విడుదల చేసి వైద్య సదుపాయం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో శ్రీయోగ వేదాంత సేవా సమితి హైదరాబాద్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

FLAT FOR SALE

■ Affordable 3 BHK Flats in Ready to Occupy Gated Community. Must See! Last 1 Flat Available for Sale. No GST. Call Now! 08069045557 [H-804902]

HOUSE FOR SALE

■ గేటెడ్ కమ్యూనిటీలో G+1, 167 చ॥ గు॥, 2200 sft, నార్త్ ఫేసింగ్ విల్లా, మియాపూర్ x రోడ్‌కి 1 km దూరంలో 2.85 CR కి అమ్మకానికి కలదు. ఫోన్: 8074810476. [H-804904]

■ 310 Sq.yd Independent House East Facing For Sale At Durga Vihar Colony, Tirumalagiri, Secundrabad. Call: 9989540686. [H-799774]

PLOT FOR SALE

■ హైదరాబాద్ నుండి నర్సాపూర్ హైవేలో కౌడిపల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్ ల్యాండ్‌లో గజం కేవలం 3 వేలకే స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. మార్కెటింగ్ టీం కావలెను. 9030591797. [H-787930]

■ Isnapur Plot 207 Sqyds for Sale 200Mtrs From Isnapur X Roads H/W 40 & 25 Feet Road Approach W/F Clear Title Cont: 9700047474 [H-799786]

VILLA FOR SALE

■ Ready to move 2BHK Villas in Fully Developed Gated Community at Rampally, Near Gatkesar. Last Few Villas for Sale. Call: 08069045561 [H-804901]

Services

BUSINESS SERVICE

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739. [H-799709]

BUSINESS OFFER

■ మా ఆర్గానిక్ గొర్రెల & మేకల పెంపకం ఫార్మ్ నందు 1 లక్ష నుండి 5 లక్షల వరకు పెట్టుబడులు కావలెను. మంత్లీ రిటర్న్స్. ఫోన్: 9390585813. [HA-14966]

HEALTH CARE

NATURE CURE

■ షుగర్, BP, అధిక బరువు మొ॥ కాలేయ, మానసిక అన్ని రకాల జబ్బులు గ్యారంటీగా తగ్గించబడును. 15 రోజుల క్యాంపు వివరాలకు డా॥ నరేష్ కుమార్. ఫోన్: 9581528099, 8886463444. [HA-66930]

PERSONAL CARE

CHANGE OF NAME

■ I, MOHAMMED SADATH S/o. IDREES, R/o: H.No.6-2-7/A, Dubbak, Dumpalapally Village, Siddipet-502108, Telangana State, changed names as MOHAMMED SADATH ALI S/o. MOHAMMAD IDREES [HA-1346]

■ I, Komalla Surenndar Reddy S/o, K Ram Reddy R/o Flat No 101 Suryakrishna Residence Sl No 3, Habsiguda, Hyderabad-500007 have changed my name to Komalla Surendar Reddy. [DA-32926]

■ I, Gade Sharath Chandra Gupta S/o, Gade Prabhakar R/o Flat No: 403, Block C, Akruthi Srinivasam, Balaji Nagar, Nizampet-500090 have changed my name to Gade Sharath Chandra. [DA-32933]

■ I, G V Vijay Kumar R/o Flat No. 201, Manjeera Grand, PNo. 43 & 44, Chanikyapuri Colony, Saifguda, Medchal, Hyderabad, Telangana - 500047, with Passport No: H7935136 have changed my name Gudivada Vijay Kumar to Gudivada Venkata Vijay Kumar for All Records. [H-804816]

OLD AGE HOME

■ నారీ వృద్ధుల కోసం మరియు భార్యాభర్తల కోసం 24 గం. A/C & N/C గదులు అటాచ్ బాత్‌రూమ్ ఫర్నీచర్‌తో మేడిపల్లి హైవే ఉప్పల్ & Ecil. 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 9515474083 / 9700006899. [H-798146]

TRAINING

■ Acting Training Classes @ Film nagar, Age: 16 years to 45 years House wifes also can join Film nagar, Jubileehills, Hyderabad Call: 9063634534 [HA-31717]

Wanted

■ నర్సింగ్ హోమ్ కేర్ : పేషెంట్ కేర్, బెడ్‌సిక్, ఇంటి, వంట పని 24 గం॥ చేయుటకు కేర్‌టేకర్స్ కావలెను. మహిళలు, పురుషులు. భోజనం+రూం ఫ్రీ. జీ॥ 15K-20K వేలు. Ph: 8801821210 [HA-14988]

■ అ॥సె॥ సూపర్‌వైజర్స్ జీ: 15k-18k + Food + PF, IDA బొల్లారం దగ్గర, 8 గం గార్డ్స్ జీ: 14k - 16k + ఫుడ్+రూం, హైదరాబాద్, AS రావ్ నగర్, నాంపల్లి, ఫోన్: 9492883231. [HA-13611]

■ హరేకృష్ణ హోం కేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18k ఫోన్: 9840258899 / 9840468899. [H-799851]

■ J గ్రూప్ (రియల్ ఎస్టేట్) నందు పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను Q: SSC, Inter. Sal+ Incentives+ కమిషన్. Ph: 9848899928 [HA-96786]

■ రిసెప్షనిస్ట్, టెలికాలర్, సిట్టింగ్ జాబ్స్: వీడియో ఎడిటర్స్, కరెక్టర్స్, DTP, డ్రైవర్స్, కుక్స్, సూపర్‌వైజర్స్, హెల్పర్స్, జీ॥ 15-18K, ఫ్రీ రూం + మీల్స్. ఫోన్: 9505288777. [H-801665]

■ అన్నపూర్ణ హోమ్‌కేర్ 24 గం॥ ఇంట్లోనే ఉండి వంట పని, కేర్ టేకర్స్ పేషెంట్‌కేర్, పెద్దవారికి సేవ చేయుటకి ఆయాలు, హెల్పర్స్ స్త్రీ/పురుషులు కావలెను. జీతం : 16000/- to 30000/- రూమ్+మీల్స్ ఫ్రీ. 9390427694 [H-786071]

FACULTY TEACHERS

■ Walk-in Interview @ Pranav International School, IDPL Maruthi Nagar for Qualified, Capable & Passionate Teachers with experience & fluency in English, to handle Pre-Primary, Primary & Secondary Classes for all Subjects including P.E.T., Art & Craft, Librarian, ICT, Accountant, FDM, Admin from 11th March 2024 onwards from 10am to 3pm. Mail your Resume to: pranavitheschool@gmail.com. Contact: 7993361824, 7993361823 [HA-1509]

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు | **జోన్ సెంటర్స్**

సాక్షి క్లాసిఫైడ్స్ — 3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్‌బీనగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
అత్తాపూర్	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
లక్డీకాపూల్	9912225453	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చంపానగర్	9912225453
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

వివరాలకు: 6-3-1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్-34 Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి — మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.

9666021515 | 9912220363
9505507616 | 9912220365